# మార్కో అబ్బల్యూట్ సినిమా ఊచకోత



పీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్.. చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. 111 పరుగులను కాపాడుకోగలిగింది. ప్రత్యర్థి జట్టును అంతకంటే తక్కువ స్కోర్‌కే పరిమితం చేయగలిగింది. ఏమాత్రం ఊహించని గెలుపు రుచి చూసింది. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానానికి ఎగబాకింది. ముల్లాన్‌పూర్ స్టేడియంలో మంగళవారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగింది లోకల్ టీమ్ పంజాబ్. నిర్ణీత 20 ఓవర్లల్లో 111 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్లు అందించిన 39 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యాన్ని భారీ స్కోర్‌గా మలచడంలో ఆ తరువాత వచ్చిన బ్యాటర్లు విఫలం అయ్యారు .ప్రియాన్ష్ ఆర్య- 22, ప్రభ్‌సిమ్రన్ సింగ్- 30 పరుగులే ఇన్నింగ్ మొత్తానికీ టాప్. లోయర్ ఆర్డర్‌లో శశాంక్ సింగ్ 18 పరుగులు చేయడంతో పంజాబ్ ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది. జట్టు స్కోర్ వంద దాటగలిగింది. మిడిలార్డర్‌లో నెహాల్ వధేరా 10, లోయర్ ఆర్డర్‌లో జేవియర్ బెర్లెట్- 11 పరుగులు చేశారు. మిగిలిన వాళ్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు.ఆ తరువాత బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కత నైట్‌రైడర్స్ ఇంతకంటే ఘోరంగా ఆడింది. 95 పరుగులకే చాపచుట్టేసింది. 16 పరుగుల తేడాతో పరాజయాన్ని చవి చూసింది. క్వింటన్ డికాక్- 2, సునీల్ నరైన్- 5, అజింక్య రహానె- 17, అంగ్‌క్రిష్ రఘువంశీ- 37, వెంకటేష్ అయ్యర్- 7, రింకూసింగ్- 2, ఆండ్రీ రస్సెల్- 17, రమణ్‌దీప్ సింగ్- 0, హర్షిత్ రాణా- 3, వైభవ్ అరోరా- 0 పరుగులు చేశారు.ఈ మ్యాచ్- బౌలర్ల సత్తాకు అద్దం పట్టింది. రెండు ఇన్నింగ్‌లల్లోనూ బౌలర్లు నిప్పులు చెరిగారు. పేస్, స్పిన్ బౌలింగ్‌తో మాయాజాలం సృష్టించారు. కోల్‌కత నైట్‌రైడర్స్ ఇన్నింగ్‌లో హర్షిత్ రాణా-3, వరుణ్ చక్రవర్తి- 2, సునీల్ నరైన్- 2, వైభవ్ అరోరా- 1, ఎన్రిచ్ నోర్జె- 1 వికెట్ పడగొట్టగా.. పంజాబ్ ఇన్నింగ్‌లో యుజ్వేంద్ర చాహల్- 4, మార్కొ జన్‌సెన్- 3 వికెట్ల జట్టు విజయానికి బాటలు వేశారు.ఈ మ్యాచ్‌లో మార్కొ జన్‌సెన్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 3.1 ఓవర్లల్లో 17 పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు నేల కూల్చాడు. 5.36 ఎకానమీని రికార్డ్ చేశాడు. అతను పడగొట్టిన మూడు వికెట్లు కూడా క్లీన్ బౌల్డ్ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.తొలి ఓవర్ చివరి బంతికి సునీల్ నరైన్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు మార్కొ జన్‌సెన్. ఓవర్ ది వికెట్ లెంగ్త్ డెలివరీని షాట్ ఆడటంలో విఫలం అయ్యాడు సునీల్ నరైన్. ఫ్రంట్ ఫుట్‌లో స్వైప్ చేయడానికి ప్రయత్నించాడు. బ్యాట్ అండ్ ప్యాడ్ మధ్యలో దూసుకెళ్లిన ఆ బంతి.. వికెట్లను ఎగురగొట్టింది. దీనితో ఏడు పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది కోల్‌కత.

ఇన్నింగ్ 13వ ఓవర్‌లో మరోసారి విజృంభించాడు జన్‌సెన్. హర్షిత్ రాణాను క్లీన్ బౌల్డ్ చేశాడు. జన్‌సెన్ నుంచి దూసుకొచ్చిన షార్ట్ డెలివరీని డీప్ థర్డ్ పాయింట్ వైపు షాట్ ఆడటానికి ప్రయత్నించాడు హర్షిత్. బ్యాట్ బాటమ్ ఎడ్జ్ తీసుకున్న ఆ బంతిని వికెట్లను గాల్లోకి లేపింది. 79 పరుగుల వద్ద ఎనిమిదో వికెట్ పడింది.ఇన్నింగ్ 16వ ఓవర్ తొలి బంతికి ఆ జట్టు చిట్టచివరి బ్యాటర్ ఆండ్రీ రస్సెల్‌ను జన్‌జెన్ అవుట్ చేసిన తీరు ఆకట్టుకుంది. అరౌండ్ ద వికెట్‌గా వేసిన లెంగ్త్ డెలివరీని ముందుకొచ్చి భారీ షాట్ ఆడటానికి ప్రయత్నించాడు రస్సెల్. క్రాస్ బ్యాట్ ఆడాడు. బ్యాటర్ అంచులను తాకిన ఆ బంతి బెయిల్స్ ఎగురగొట్టింది.

# రూ.1.5 కోట్ల కెప్టెన్.. ఒక రివ్యూ..

## డిఫెండింగ్ చాంప్ చేజేతులా ఓడింది



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఒక జట్టుకు నాయకత్వం వహించే ఆటగాడు అంటే అతడి కనీసం ధర రూ.10 కోట్లు ఉంటుంది. అంతెందుకు రూ.27 కోట్ల రిషభ్ పంత్ (లక్నో సూపర్ జెయింట్స్), రూ.26.75 కోట్ల శ్రేయస్ అయ్యర్ (పంజాబ్ కింగ్స్) లీగ్ చరిత్రలోనే హయ్యస్ట్ పెయిడ్ ప్లేయర్లు. మరో ఏడు జట్ల కెప్టెన్లకూ రూ.10 కోట్ల పైనే రేటు. కానీ, ఒకే ఒక్క కెప్టెన్, అది కూడా డిఫెండింగ్ చాంపియన్ జట్టు కెప్టెన్ ధర రూ.2 కోట్లు. అది కూడా అతడి బేస్ ప్రైస్. ఇదంతా కోల్ కతా నైట్ రైడర్స్ సారథి అజింక్య రహానే గురించి. మొదటి రోజు మెగా వేలంలో ఎవరూ కొనక్కున్నా.. రెండో రోజు అతడి బేస్ ప్రైస్ రూ.1.50 కోట్లకు కోల్ కతా తీసుకుంది. ఆపై కెప్టెన్సీ కూడా అప్పగించింది.ఇక టీమ్ ఇండియాకే కెప్టెన్స్ చేసిన అనుభవం ఉన్న రహానే ఈ సీజన్ లో కోల్ కతాను కిందామీద పడుతూ నడిపిస్తున్నాడు. మంచి ఆటగాళ్లు ఉన్నా ఏడు మ్యాచ్ లకు ఆ జట్టు గెలిచింది మూడే. మరీ ముఖ్యంగా మంగళవారం పంజాబ్ కింగ్స్ తో మ్యాచ్ లో కేవలం 111 పరుగుల లక్ష్యాన్ని కూడా ఛేదించలేకపోయింది. 95 పరుగులకే ఆలౌటైంది. దీంతో పంజాబ్ 16 పరుగులతో గెలిచి ఐపీఎల్ చరిత్రలో అతి తక్కువ స్కోరును కాపాడుకున్న జట్టుగా రికార్డులకెక్కింది.కెప్టెన్ పొరపాటే..వాస్తవానికి పంజాబ్ తో మ్యాచ్ లో ఓపెనర్లు డికాక్ (2), నరైన్ (5) తక్కువ స్కోర్లకే ఔటైనా, కోల్ కతాను కెప్టెన్ రహానే (17), యువ ఆటగాడు అంగ్ క్రిష్ రఘువంశీ (37) నిలబెట్టారు. రహానే స్ట్రయిట్ బ్యాట్ తో అద్భుతంగా సిక్స్ కొట్టి ఔరా అనిపించాడు. అయితే, చాహల్ బౌలింగ్ లో బంతిని ప్యాడ్లకు తగలించుకున్నాడు. బౌలర్ అప్పీల్ చేయగా అంపైర్ ఔటిచ్చాడు. రహానే కనీసం రివ్యూ కూడా అడగలేదు. చేతిలో రెండు రివ్యూలు ఉన్నాయి. స్వయంగా కెప్టెన్ అయి ఉండీ రహానే రివ్యూ కోరకుడా వెళ్లిపోయాడు. తీరాచూస్తే బంతి ఔట్ సైడ్ ద లైన్ పిచ్ అయి వికెట్లకు తగలడమే లేదు. ఒకవేళ రివ్యూ కోరి ఉంటే కచ్చితంగా నాటౌట్ గా వచ్చేదే. ఇక రహానే ఔట్ అయినప్పటికీ జట్టు స్కోరు 7.4 ఓవర్లలో 62. గెలవడానికి మరో 50 పరుగులే కావాలి.పంజాబ్ బౌలర్లు చెలరేగడంతో చివరకు కోల్ కతా 95 పరుగులకే ఆలౌటైంది. ఇదీ.. రివ్యూ తీసుకోవడంలో కెప్టెన్ రహానే ఆలోచనా లోపం దెబ్బ. ఇప్పటికి కోల్ కతా 7 మ్యాచ్ లలో మూడే గెలిచింది. డిఫెండింగ్ చాంపియన్ తాజా షాక్ నుంచి ముందుకెళ్లాలంటే చెమటోచ్చాల్సిందే.

# వాటే మ్యాచ్.. ఐపీఎల్ హిస్టరీలో పంజాబ్ కింగ్స్ సరికొత్త రికార్డు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025లో పంజాబ్ టీమ్ చరిత్ర సృష్టించింది. ఎవరూ ఊహించని మలుపులతో విజయాన్ని అందుకుని కొత్త రికార్డు సాధించింది. అత్యధిక పరుగుల టార్గెట్ ను అందుకోవడంతో పాటు అత్యల్ప పరుగులను డిఫెండింగ్ చేసుకున్న తొలి టీమ్ గా రికార్డులకెక్కింది.ఐపీఎల్ 2025లో 31వ మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్-కోల్ కతా నైట్ రైడర్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్ తో ఐపీఎల్ హిస్టరీలో అత్యల్ప స్కోర్ ను డిఫెండింగ్ చేసుకోవడంలో సక్సెస్ అయి చరిత్ర సృష్టించింది శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలోని పంజాబ్ కింగ్స్ టీమ్. 2025లో అభిమానులకు ఇప్పటివరకు ఫోర్లు, సిక్సర్ల ఉత్సాహాన్ని చూశారు. కానీ, పంజాబ్ కింగ్స్-కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరిగిన స్కోరింగ్ మ్యాచ్‌లో వికెట్లు పడుతుంటే ట్రిపుల్ డోస్ ఉత్సాహం కనిపించింది. ఓడిపోవడం పక్కా అనుకున్న తక్కువ టోటల్ ను ఢిఫెండ్ చేసుకుని పంజాబ్ కింగ్స్ 16 పరుగుల తేడాతో మ్యాచ్ ను గెలుచుకుంది. ఈ విజయంతో పంజాబ్ జట్టు చరిత్ర సృష్టించింది.

ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. పంజాబ్ బ్యాట్స్‌మెన్‌పై ఆకలితో ఉన్న సింహాల మాదిరిగా కేకేఆర్ బౌలర్లు విరుచుకుపడ్డారు. దీంతో పంజాబ్ టీమ్ కేవలం 111 పరుగులకే ఆలౌట్ అయింది. పంజాబ్ బ్యాటర్లలో ప్రభ సిమ్రాన్ సింగ్ 30, ప్రియాంశ్ ఆర్య 22, శశాంక్ సింగ్ 18 పరుగుల ఇన్నింగ్స్ లను ఆడారు.కేకేఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా మూడు వికెట్లు తీశాడు. సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తిలు చెరో 2 వికెట్లు పడగొట్టారు. కేకేఆర్ సూపర్ బౌలింగ్ దెబ్బకు పంజాబ్ టీమ్ వరుస వికెట్లు సమర్పించుకుంది. 15.3 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌట్ అయింది. అయితే, ఈ ఆనందం కేకేఆర్ కు ఎక్కువ సేపు ఉండలేదు. బ్యాటింగ్ సమయంలో ట్రబుల్ లో పడింది. పంజాబ్ కింగ్స్ కేవలం 111 పరుగులు చేయడంతో ఇంకేముందు కేకేఆర్ గెలుస్తుందని అందరూ భావించారు. కానీ, ఐపీఎల్ లో అత్యధిక స్కోర్ తో పాటు అత్యల్ప స్కోర్లను కూడా డిఫెండింగ్ చేసుకున్న చరిత్ర కలిగిన పంజాబ్ మరోసారి అద్భుతం చేసింది.

సూపర్ ఫామ్ లో ఉన్న కోల్‌కతా బ్యాటర్లను అద్భుతమైన బౌలింగ్ తో పంజాబ్ దెబ్బకొట్టింది. సునీల్ నరైన్, క్వింటన్ డి కాక్ సింగిల్ డిజిట్ కే పరిమితం అయ్యారు. అంగ్క్రిష్ రఘువంశీ 37 పరుగుల ఇన్నింగ్స్ మ్యాచ్‌కు ప్రాణం పోసింది. రహానె కూడా 17 పరుగులు చేశాడు. కానీ ఈ ఇద్దరి వికెట్లు పడిన తర్వాత పంజాబ్ టీమ్ తిరిగి మ్యాచ్ ను తనవైపు లాక్కుంది. వరుస ఓవర్లలో వికెట్లు తీసుకుని కేకేఆర్ ను 95 పరుగులకే ఆలౌట్ చేసింది. యుజ్వేంద్ర చాహల్ 4 వికెట్లు తీసి మ్యాచ్ ను మార్చిపడేశాడు. పంజాబ్ కింగ్స్ టీమ్ లో కింగ్ గా మారాడు. కేకేఆర్ పై గెలుపుతో పంజాబ్ కింగ్స్ చరిత్ర సృష్టించింది. గత మ్యాచ్‌లో పంజాబ్ హైదరాబాద్ చేతిలో భారీ స్కోర్ చేసి ఓడిపోయింది. కానీ, ఇప్పుడు అయ్యర్ టీమ్ ఐపీఎల్ హిస్టరీలోనే అత్యల్ప స్కోర్ ను డిఫెండింగ్ చేసుకుంది. అంతకుముందు, 2009 లో కూడా పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ డిఫెండ్ చేసుకున్న 116 పరుగుల రికార్డును బ్రేక్ చేసింది.

అలాగే, అత్యధిక పరుగుల రన్ చేజ్ కూడా పంజాబ్ జట్టు పేరిటే ఉంది. ఏప్రిల్ 26, 2024న ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్-పంజాబ్ కింగ్స్ మధ్య జరిగిన ఈ మ్యాచ్ లో ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగుల చేజ్ రికార్డు నమోదైంది. ఈ పోరులో తొలి ఇన్నింగ్స్‌లో ఫిల్ సాల్ట్ 37 బంతుల్లో 75 పరుగులు, సునీల్ నరైన్ 32 బంతుల్లో 71 పరుగులతో సునామీ ఇన్నింగ్స్ ఆడారు. దీంతో కేకేఆర్ 261 పరుగులు చేసింది.భారీ టార్గెట్ తో సెంకండ్ బ్యాటింగ్ కు దిగిన పంజాబ్ కు జానీ బెయిర్‌స్టో కేవలం 48 బంతుల్లో 108 పరుగుల సునామీ నాక్ తో పాటు శశాంక్ సింగ్ 28 బంతుల్లో 68 పరుగులు ఇన్నింగ్స్ లను ఆడటంతో పంజాబ్ జట్టు 18.4 ఓవర్లలోనే టార్గెట్ ను అందుకుని చరిత్ర సృష్టించింది.

# చరిత్ర సృష్టించిన యుజ్వేంద్ర చాహల్.. పంజాబ్ హీరో రికార్డుల మోత



ఐపీఎల్ 2025లో మరో థ్రిల్లింగ్ మ్యాచ్ పంజాబ్ కింగ్స్ కోల్ కతా నైట్ రైడర్స్ మధ్య జరిగింది. ఉత్కంఠగా సాగిన ఈ తక్కువ స్కోరింగ్ మ్యాచ్ లో పంజాబ్ టీమ్ స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ రియల్ హీరోగా నిలిచాడు. అద్భుతమైన బౌలింగ్ తో మ్యాచ్ ను గెలిపించి పంజాబ్ 'కింగ్' తానే అని సూపర్ ఫామ్ అందుకుంటూ నిరూపించాడు.చండీగఢ్ లోని ముల్లాన్పూర్ మహారాజా యాదవేంద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా మంగళవారం జరిగిన ఐపీఎల్ 2025 31వ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 16 పరుగుల తేడాతో కోల్‌కతా నైట్ రైడర్స్ పై సంచలన విజయం సాధించింది. ఎవరూ ఊహించని విధంగా మ్యాచ్ ను మలుపు తిప్పింది భారత వెటరన్ లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్.ఈ మ్యాచ్ లో శ్రేయాస్ అయ్యర్ కెపప్టెన్సీలోని పంజాబ్ టీమ్ తొలుత మ్యాటింగ్ చేసి 111 పరుగులకే ఆలౌట్ అయింది. ఈజీ టార్గెట్ తో సెకండ్ బ్యాటింగ్ కు దిగిన కేకేఆర్ ఎవరూ ఊహించని విధంగా 95 పరుగులకు ఆలౌట్ అయింది. కోల్‌కతా 7 ఓవర్లలో 60/2 స్కోరుతో నెమ్మదిగా విజయాన్ని దిశగా కదులుతుండగా, చాహల్ వచ్చి మ్యాచ్ ను మార్చిపడేశాడు. కేకేఆర్ 95 పరుగులకే ఆలౌట్ అయింది. పంజాబ్ టీమ్ 16 పరుగుల తేడాతో అజింక్య రహానే కెప్టెన్సీలోని కోల్ కతాపై గెలిచింది.ఈ మ్యాచ్‌లో చాహల్ ఫామ్ ను అందుకుంటూ తన స్పిన్ మాయాజాలంతో కేకేఆర్ ను బంధించాడు. 4 ఓవర్లలో 28 పరుగులు ఇచ్చి 4 కీలక వికెట్లు తీసి, మ్యాచ్‌ను పూర్తిగా పంజాబ్ వైపు తీసుకువచ్చాడు. ఈ అద్భుత ప్రదర్శనతో చాహల్ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సార్లు 4 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో సునిల్ నరైన్ సరసన చేరాడు.అలాగే, చాహల్ మరో కొత్త రికార్డు కూడా సాధించాడు. ఈ మ్యాచ్‌లో తీసిన 4 వికెట్ల ప్రదర్శనతో కలిపి చాహల్‌కు కేకేఆర్ పై మూడో సారి 4 వికెట్ల ప్రదర్శనలు ఇచ్చాడు. అంటే ఒక ప్రత్యర్థి జట్టుపై అత్యధిక సార్లు 4o వికెట్లు సాధించిన బౌలర్ గా ఘనత సాధించాడు.ఐపీఎల్ లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ రికార్డు కలిగిన చాహల్.. భువనేశ్వర్ కుమార్ రికార్డును కూడా సమం చేశాడు. ఐపీఎల్ హిస్టరీలో ఒక టీమ్ పై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల టాప్ 10 జాబితాలో చోటుదక్కించుకున్నాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత చాహల్ భావోద్వేగంతో మాట్లాడాడు.. "ఇది ఒక జట్టు విజయం. మేము పాజిటివ్‌గా ఆడాలని నిర్ణయించుకున్నాం. పవర్‌ప్లేలో 2-3 వికెట్లు పడితే మ్యాచ్ మాదేనని అనుకున్నాం. మా బ్యాటింగ్ సమయంలో వాళ్ల స్పిన్నర్లు టర్న్ పొందింది చూసాం, అలాగే మా స్పిన్నర్లకు కూడా పిచ్ సహకరించింది.

# నెలకు రూ. 5 వేలు పొదుపు చేస్తే రూ. 8.5 లక్షలు పొందొచ్చు.. బెస్ట్ స్కీమ్

సంపాదించిన మొత్తంలో ఎంతో కొంత సేవ్ చేయాలని ప్రతీ ఒక్కరూ ఆలోచిస్తారు. కొందరు స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెడితే మరికొందరు చిట్టీలు వేస్తారు. అయితే వీటిలో ఎంతో కొంత రిస్క్ ఉంటుంది. అయితే ఎలాంటి రిస్క్ లేకుండా మంచి రిటర్న్స్ పొందేందుకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ పోస్టాఫీస్ బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. పోస్టాఫీస్‌లో అందిస్తున్న బెస్ట్ స్కీమ్స్‌లో రికరింగ్ డిపాజిట్ స్కీమ్ ఒకటి.ఇందులో నచ్చినంత పొదుపు చేసుకోవచ్చు. నెల నెలా పొదుపు చేస్తూ వెళ్లొచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టిన వారికి 6.7 శాతం వడ్డీ లభిస్తుంది. ఐదేళ్ల మెచ్యూరిటీ తర్వాత మీరు పెట్టుబడిగా పెట్టిన దాంతో పాటు వడ్డీ కలిపి వస్తుంది. అయితే ఈ పథకాన్ని మరో ఐదేళ్లు కూడా పెంచుకోవచ్చు. అంటే మొత్తం 10 ఏళ్ల వరకు ఇందులో పెట్టుబడి పెడుతూ వెళ్లొచ్చు. రికరింగ్ డిపాజిట్ స్కీమ్‌లో రూ. 100 నుంచి పెట్టుబడి పెట్టొచ్చు. గరిష్టంగా ఎంతైనా సేవింగ్ చేసుకోచ్చు. ఒక ఏడాది పాటు పెట్టుబడి పెడితే ఆ తర్వాత పెట్టుబడి పెట్టిన మొత్తంలో 50 శాతం వరకు రుణం తీసుకోవచ్చు. అయితే ఇందుకు 8.5 శాతం వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఉదాహరణకు మీరు నెలకు రూ. 5 వేలు పొదుపు చేస్తూ వెళితే పదేళ్లకు మీ చేతికి ఎంత వస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రతీ నెల రూ. 5 వేలు పొదుపు చేస్తే.. ఐదేళ్లలో మీరు పెట్టుబడి పెట్టిన మొత్తం రూ. 3 లక్షలు అవుతుంది. దీనికి వడ్డీ రూపంలో రూ. 56,830 జమ చేస్తారు. ఇలా మొత్తం రూ. 3,56,830 అవుతుంది. అయితే మరో ఐదేళ్లు పొడగిస్తే 10 ఏళ్లకు అసలు రూ. 6 లక్షలు అవుతుంది. వడ్డీతో కలుపుకుంటే పదేళ్లలో రూ. 8.5 లక్షలు చేతికి వస్తాయి. ఇలా నెలకు కేవలం రూ. 5 వేలు పొదుపు చేస్తూ రూ. 8.5 లక్షలు పొందొచ్చన్నమాట.



మీ డబ్బుకు భద్రతతో పాటు నమ్మకమైన రిటర్న్స్ మాత్రమే కాకుండా ఈ రికరింగ్ డిపాజిట్ స్కీమ్‌లో మరో లాభం కూడా ఉంది. అదే వడ్డీపై టీడీఎస్. ఐటీఆర్ క్లెయిమ్ చేసిన తర్వాత ఆదాయం ప్రకారం తిరిగి చెల్లిస్తారు. ఆర్డీపై వచ్చే వడ్డీపై 10 శాతం టీడీఎస్ వర్తిస్తుంది. పై వడ్డీ రూ. 10 వేల కంటే ఎక్కువ ఉంటే..

# సమ్మర్ మొత్తం పెళ్లిళ్లే పెళ్లిళ్లు.. ఎన్ని ముహూర్తాలు ఉన్నాయో తెలుసా

ఈ ఏడాది సమ్మర్ లో భారీ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే తెలుగు రాష్ట్రాల్లో ఈ సమ్మర్ సీజన్ లోనే ఎక్కువ పెళ్లి ముహూర్తాలు ఉన్నాయని పండితులు చెబుతున్నారు. అందువల్ల చాలా మంది ఎండలను సైతం లెక్క చేయకుండా పెళ్లిళ్లు చేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇదే ఆసరాగా కల్యాణ మండపాలు, డెకరేషన్, క్యాటరింగ్, భాజా భజంత్రీలు ఇలా పెళ్లికి సంబంధించిన అన్ని విభాగాలకు భారీగా డిమాండ్ పెరిగిపోయింది. సమ్మర్ సీజన్ లోనే పెళ్లిళ్లు ఎక్కువ జరుగుతాయని వేద పండితులు చెబుతున్నారు. ఇప్పటికే ఏప్రిల్ నెలలో అనేక శుభ మూహూర్తాలు ఉండటంతో చాలా చోట్ల పెళ్లిళ్ల కార్యక్రమాలతో మొదలైపోయాయి. మే, జూన్ నెలల్లో కూడా శుభ మూహూర్తాలు ఉన్నాయట. మళ్లీ ఈ సీజన్ దాటితే ఆషాఢం వస్తుంది. పెళ్లి ముహూర్తాలు కావాలంటే ఆషాఢం దాటాల్సి ఉంటుంది. ఏప్రిల్ నెలలో 16, 20, 21, 23, 30 శుభ మూహూర్తాలు ఉన్నాయని వేద పండితులు తెలిపారు. అదే విధంగా మేలో 1, 3, 4, 7, 8, 9, 10, 11, 14, 18, 19, 23, 24, 30 పెళ్లి మూహూర్తాలు ఉన్నాయట. జూన్ నెలలో 2, 4, 5, 6, 7, 8 వ తేదీల్లో వివాహానికి శుభప్రదమైన మూహూర్తాలు ఉన్నాయని పండితులు వెల్లడించారు. అంతా బిబీ బిజీ..ఈ మూడు నెలల్లో పెళ్లి ముహూర్తాలు భారీగా ఉండటంతో క్యాటరింగ్ వాళ్లు, సన్నాయి, బజాలు, డెకరేషన్, ఫోటోగ్రాఫర్లు, ఇలా పెళ్లికి సంబంధించిన అన్ని రకాల వ్యాపారులు చేతి నిండా పని దొరికిందని ఆనందంగా ఆర్డర్లు తీసుకుంటున్నారు. ఆషాఢం అప్పటి నుంచే..జూన్ 11 నుంచి జులై 12 వరకు ఆషాడ మాసం ఉంటుంది. దీంతో ఆ సమయంలో పెళ్లిళ్లు జరగవు. అయితే.. కొందరు పండితులు మాత్రం జూన్ 25 నుంచి మళ్లీ పెళ్లి ముహూర్తాలు ప్రారంభమవుతాయని చెబుతున్నారు.



ఈ సీజన్ లోనే ఎలాగైనా తమ పిల్లలకు పెళ్లిళ్లు చేసేయాలని చాలా మంది తల్లిదండ్రులు కంగారు పడుతున్నారు. ఎందుకంటే యువతలో పెళ్లిపై అభిప్రాయం మారిపోతోంది. ఒంటరిగా జీవించడమే బెస్ట్ అనే పరిస్థితి చాలా మంది యువత ఆలోచనల్లో కనిపిస్తోంది. ఈ మేరకు ఈ సీజన్ లో చేయకపోతే తర్వాత జరగడం కష్టమేనని చాలా మంది భావిస్తున్నారు.

